
విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA




హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 8 మార్చి 2025 పేజీలు : 5 వెల : 2.00

## నేడు హైదరాబాద్ లో ట్రాఫిక్ ఆంక్షలు




మహిళా దినోత్సవం సందర్భంగా విమెన్స్‌సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నేడు 5కె రన్ నిర్వహిస్తున్నారు. నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా నుంచి రన్ మొదలవుతుంది. ఈ నేపథ్యంలో ఉదయం 6 నుంచి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు సిటీ ట్రాఫిక్ సీపీ జోయల్ డెవిస్ గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ట్రాఫిక్ డైవర్షన్స్ ప్రాంతాలు..ట్యాంక్ బండ్, మినిస్టర్ రోడ్స్ నుంచి పీవీఎన్ఆర్ మార్గ్ మీదుగా వెళ్లాల్సిన వెహికల్స్?ను బుద్ధభవన్, నల్లగుట్ట క్రాస్ రోడ్ వద్ద కర్బాల మైదాన్, రాణిగంజ్‌వైపు మళ్లిస్తారు. పంజాగుట్ట, రాజ్‌భవన్ నుంచి ఎన్టీఆర్ మార్గ్ వచ్చే వాహనాలను నెక్లెస్ రోటరీ, వీవీ విగ్రహం వద్ద షాదాన్ కాలేజీ, నిరంకారీ రూట్లలో డైవర్ట్ చేస్తారు. అంబేద్కర్ విగ్రహం, ఇక్బాల్ మినార్ వైపు నుంచి ఎన్టీఆర్ మార్గ్ వైపు వెళ్లే వాహనాలను తెలుగుతల్లి జంక్షన్, సెక్రటేరియట్‌నార్త్‌ఈస్ట్ గేట్ వద్ద ఇక్బాల్ మినార్, అప్పర్ ట్యాంక్‌బండ్, మింట్ కాంపౌండ్ లేన్ మీదుగా మళ్లిస్తారు.

## తెలంగాణలో 21 మంది ఐపీఎస్ అధికారుల బదిలీలు




తెలంగాణ రాష్ట్రంలో మరోసారి భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీ జరిగింది. 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీలు, ఇద్దరు డీఐజీలు, ఇద్దరు నాన్ కేడర్ ఎస్పీలు ఉన్నారు. మిగిలిన 14 మంది ఎస్పీలను బదిలీ చేశారు. అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్ నియమిస్తూ, ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఐడీ ఐజీగా ఎం శ్రీనివాసులు, వరంగల్ సీపీగా సన్ ప్రీత్ సింగ్, నిజామాబాద్ సీపీగా సాయి చైతన్య, రామగుండం సీపీగా అంబర్ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధుశర్మ బదిలీ అయ్యారు. భువనగిరి డీసీపీగా ఆకాంక్ష యాదవ్, మహిళ భద్రతా విభాగం ఎస్పీగా చేతన, నార్కొటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్, రాజన్న సిరిసిల్ల ఎస్పీగా జీఎం బాబా సాహెబ్, వరంగల్ డీసీగా అంకిత్ కుమార్, మంచిర్యాల డీసీపీగా ఎ భాస్కర్ బదిలీ అయ్యారు. సూర్యాపేట ఎస్పీగా కే నర్సింహ, హైదరాబాద్ సెంట్రల్ జోన్ డీసీపీగా శిల్పవల్లి, ఎస్ఐబీ ఎస్పీగా సాయిశేఖర్, పెద్దపల్లి డీసీపీగా కరుణాకర్, సీఐడీ ఎస్పీగా రవీంరద్, కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలమ్ బదిలీ అయ్యారు. తెలంగాణ కేబినెట్ భేటీ గురువారం జరిగిన విషయం తెలిసిందే. మరుసటి రోజే భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీ జరగడం గమనార్హం.

# ఫస్ట్ టైం...

## ప్రధాని మోదీకి మహిళా సెక్యూరిటీ గార్డులు




భారత దేశ ప్రధానికి తొలిసారి మహిళా సెక్యూరిటీ టీం..కానిస్టేబుళ్లు, ఎస్?ఐలు, సీఐలు, డీఎస్పీలు, ఎస్పీలు, ఐజీ, డీజీపీలు, అదనపు డీజీపీలతో సహా అందరూ మహిళా పోలీసు సిబ్బందే. ప్రధాని మోదీ గుజరాత్ పర్యటన సందర్భంగా ఈ పూర్తిస్థాయి మహిళా సెక్యూరిటీని ఏర్పాటు చేసింది అక్కడి ప్రభుత్వం. ఇది దేశ చరిత్రలోనే మొదటిది. ఇంతకీ ఎందుకు దేశ ప్రధానికి ఫుల్ సెక్యూరిటీగా మహిళా సిబ్బందిని ఏర్పాటు చేశారు? పూర్తి వివరాల్లోకి వెళితే నేడు ప్రధాని మోదీ గుజరాత్ లోని సవ్సరి జిల్లాలో పర్యటించనున్నారు. ఓ సభలో కూడా పాల్గొననున్నారు. ఈ సభకు పూర్తి స్థాయిలో మహిళా పోలీసు సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేసింది గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం. 2వేల100 కుపైగా కానిస్టేబుళ్లు, 187 మంది ఎస్?ఐలు, 61 మంది పోలీస్ సీఐలు, 16 మంది డీఎస్పీలు, ఐదుగురు ఎస్పీలు, ఒక ఐజీ, ఒక అదనపు డిజిపి ర్యాంక్ అధికారితో సహా అందరూ మహిళా పోలీసు సిబ్బందే. సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణి, హెూం కార్యదర్శి నిపుణ తోరావనే భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు. దేశంలో ఇది మొదటిసారి. ఇక ఈ భద్రతా ఏర్పాట్లపై గుజరాత్ మంత్రులు మాట్లాడుతూ దేశంలోనే తొలిసారి ప్రధానికి మహిళా సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నాం..గుజరాత్ సురక్షితంగా ఉంచడంతో మహిళలు ఎంతటి కీలక పాత్ర పోషిస్తున్నారో.. మహిళా దినోత్సవం రోజున ప్రపంచానికి బలమైన సందేశాన్ని ఇచ్చేందుకు ఇలా ఏర్పాటు చేశామని చెబుతున్నారు.

## వనం నుంచి జనంలోకి పగిడిద్దరాజు సమ్మక్క




భద్రాద్రికొత్తగూడెం జిల్లా గుండాల మండలం యాపలగడ్డలో సమ్మక్క భర్త పగిడిద్దరాజు జాతర వైభవంగా కొనసాగుతోంది. ఏపీ, తెలంగాణకు చెందిన ఆరెం వంశీయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కొడవటంచ గ్రామ సమీపంలోని బర్ల గుట్టపై కొలువుతీరిన పగిడిద్ద రాజును ఆరెం వంశీయులు, గ్రామస్తులు డప్పు వాయిద్యాల మధ్య తీసుకువచ్చి యాపలగడ్డ గ్రామ సమీపంలో గుండాల, ఇల్లెందు ప్రధాన రహదారి పక్కన ఉన్న పగిడిద్దరాజు గద్దెలపై ప్రతిష్ఠించారు. గురువారం మండల పరిధిలోని పోత్తిరెడ్డిగూడెం గ్రామ సమీపంలోని మడిమోర గుట్ట నుంచి సమ్మక్క వనదేవతను గుడి వద్దకు తెచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పడగలతో ఊరేగించి, గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా మేళతాళాల నడుమ సమ్మక్క పగిడిద్దరాజు, సమ్మక్క ఎదుర్కోళ్ల కార్యక్రమం వైభవంగా జరిపారు. అనంతరం జాతర ప్రారంభమైంది. పరిసరాలన్నీ భక్తులతో సందడిగా మారాయి. మేడారం జాతర ముగిసిన 16 రోజుల తర్వాత ఇక్కడ నాగవల్లి జాతర నిర్వహిస్తారు. ఈ సందర్భంగా నాలుగు జిల్లాల మధ్య వాలీబాల్ క్రీడల పోటీలు నిర్వహిస్తారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీఐ రవీవదర్, ఎస్సై రాజమౌళి గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు. జాతర నిర్వాకులు ఆరెం టచ్చుపటేల్, కాంతారావు, ఇద్దయ్య, నాగయ్య, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఢీకొన్న లారీ, బస్సు

## ఐదుగురు స్పాట్ డెడ్




తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి సమీపంలోని కెజి కండిగైలో బస్, టిప్పర్ లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో బస్ లోని ఐదుగురు ప్రయాణికులు అక్కడిక్కకడే మృతి చెందారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుల వివరాలను ఇంకా గుర్తించలేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదానికి గల కారణాలపై లోతుగా ఆరా తీస్తున్నామని తిరుత్తణి పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. చెల్లాచెదురుగా పడిన మృతదేహాలు, క్షతగాత్రుల ఆర్తనాదాలతో ఘటన స్థలం భయానకంగా మారింది.

## టి.పి సీ.సీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కి వినతి పత్రం



**శేరిలింగంపల్లి, మార్చ్ 07 (మన వార్త ప్రతినిధి)**

శేరిలింగపల్లి అక్షిత ప్రతినిధి.. గత ఆగస్టు నెలలో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ విషయంలో సానుకూలంగా తీర్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటం చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మరో మారు ధన్యవాదాలు తెలియజేస్తూ. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రివర్యులు వారి మంత్రి వర్గానికి శిరస్సు వంచి నమస్కరిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. గత ఆగస్టు నెలలో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ విషయంలో తీర్పిస్తూ కొన్ని ముఖ్యమైన సూచనలు తెలియజేయడం జరిగింది. అన్ని రంగాలలో వెనుకబడ్డ సంచార కులాల వారికి ప్రధాన్యత ఇస్తూ రిజర్వేషన్ శాతం పెంచాలని కోరడం జరిగింది. అదేవిధంగా సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా విద్యాపరంగా ఉద్యోగ పరంగా ఉపాధిపరంగా జనాభా ధమాశ ప్రకారం కాకుండా అన్ని రంగాలలో వారికి మొదటి ప్రధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాలని కోరడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రూపులో 15 కులాలను చేరుస్తూ 1% రిజర్వేషన్ ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ అదే విధంగా 15 కులాల్లో అభివృద్ధి చెందిన రెండు కులాలు తొలగించి అన్ని రంగాలలో వెనుకబడ్డ కులాలైన సంచార కులాలను చేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ టి పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి గురువారం రోజు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బేడ బుడగ జంగం, జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు. సిరిపాటి వేణు. రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పత్తి భాషా శివ. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పెర సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కి వినతి పత్రం




**ఇల్లంతకుంట మార్చి 07 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు) :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వలు రోడ్లను గాలిపల్లి,వంతడుపుల,వల్లంపట్లకు బీటీ రోడ్డును అభివృద్ధి పరిచేందుకు నిధులు కేటాయించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ఇల్లంతకుంట మండల బీజేపీ కార్యకర్తలు శుక్రవారం రోజున కరీంనగర్ లో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ త్వరలోనే గాలిపల్లి వంతడుపుల వల్లంపట్ల మీదుగా బీటీ రోడ్డును త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి బీజేపీ కార్యకర్తలు తరపున మండల ప్రజల పక్షాన గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ బాల్ రెడ్డి,కాట్నపల్లి రవీందర్ రెడ్డి,చిమ్మరగొట్టు శ్రీనివాస్,సామ సంతోష్ కుమార్ రెడ్డి,మిట్టపల్లి మధు రెడ్డి,దుర్మట్ల కనకయ్య,గొడుగు తిరుపతి,కర్ల లక్ష్మణ్,ముఖిస స్వామి రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



**ఇల్లంతకుంట మార్చి 07 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని దాచారం గ్రామంలో శుక్రవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులకు 10వ తరగతి ఎగ్జామ్ రాయడానికి పరీక్ష ప్యాడ్స్,పెన్నులను,కంపాస్ బాక్స్ లను,కీర్తిశేషులు ఈదులకంటి రిషిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా అతని జ్ఞాపకర్థం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి చేతుల మీదగా అందజేయడం జరిగింది. అదేవిధంగా మారవేణి చంద్రశేఖర్ ఇంగ్లీష్ డిక్షనరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి,శ్రీనివాస్,దావీద్,ఆనంద్ కుమార్,సురేష్,సంజీవ్,శ్రావణ్ మరియు కీర్తిశేషులు రిషిత్ రెడ్డి యొక్క స్నేహితులు దీక్షిత్,సంతోష్,సాయి శివ,అభి,ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల..ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్




**మధ్యాహ్నం భోజనం పై ఆరా.. విద్యార్థులతో భోజనం.**


**డాక్టర్లు సిబ్బంది సమయపాలన పాటించాలి.**

**ఆస్పత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచాలి..ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లొద్దు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం రోజు జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. ప్రీ ఫైనల్ పరీక్షలు ఎలా రాస్తున్నారని పరిశీలించారు. ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయిని లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా తన స్వహస్తాలతో అందజేశారు. విద్యార్థులకు మంచి వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా తనిఖీ చేశారు. డాక్టర్లు సిబ్బంది సమయపాల పాటించాలని సూచించారు. వసతులు ఎలా ఉన్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని , ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళొద్దని , ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతిరోజు ఓపికి ఎంత మంది వస్తున్నారని అడిగితే 60 మంది వరకు వస్తున్నారని డాక్టర్లు కలెక్టర్ కు తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా



**జమ్మికుంట, మర్చి7(మనవార్త )**

జమ్మికుంట మండల గ్రామ పంచాయతీ కార్మికులు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ధర్నా చేయడం జరిగింది. గ్రామపంచాయతీ కార్మికులు తమ ఎదుర్కొంటున్న సమస్యల పట్లలో భాగంగా గత నాలుగు నెలల నుండి పెండింగ్ వేతనాలు ఉన్నాయని కుటుంబాన్ని పోషించలేక అప్పుల పాలు అవుతున్నామని, గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చని మొండి వైఖరిగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని 60జీవో ప్రకారం 16 వేల వేతనం ఇవ్వాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా జనవరి నెల నుండి నేరుగా కార్మికుడి అకౌంట్లో డబ్బులు వేస్తామని డిసెంబర్ నెలలో హామీ హామీ ఇవ్వడం జరిగింది. కాని ఇప్పటికీ మూడు నెలలు గడుస్తున్న కార్మికులకు వేతనాలు అందడం లేదు అన్నారు. ఒక్కొక్క గ్రామపంచాయతీలో రెండు మూడు నెలల నుండి వేతనాలు అందడం లేదు, కార్మికులకి కనీస భద్రత పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం లేదు ప్రతి కార్మికుడికి 15 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కార్మికుడికి కనీస వేతనం 24000 వేలు ఇవ్వాలని అన్నారు. కార్మికుడు రిటైర్మెంట్ తరువాత ఐదు లక్షలు ఇవ్వాలని,కార్మికుల్లో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర ప్రభుత్వానికి కార్మికులు పలుసార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. అయినా ప్రభుత్వం ఇప్పటికీ కార్మికుల పట్ల చిన్న చూపు చూస్తుంది, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలలో గ్రామపంచాయతీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ను కేటాయించి వేతనాల కోసమై చర్య తీసుకోవాలని ప్రభుత్వానికి కార్మికులు డిమాండ్ చేశారు. లేనట్లయితే కార్మికులు మరో పోరాటడానికి సిద్ధమవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రవీందర్రావు,ప్రధాన కార్యదర్శి లద్దునూరి కుమార్, జనరల్ సెక్రెటరీ మేక మల్ల రాము, సంపత్, సారయ్య,సంజీవ్, రవి, రాజ,కొమురయ్య, రాజు, తిరుపతి, మైపాల్ రెడ్డి,ఉమా,వనిత,అలీమా, స్వప్న,రాజమణి,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణలోని అంశాలను సవరించాలని ఎమ్మార్వో కు వినతి పత్రం



**ఇల్లంతకుంట మార్చి 07 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

పద్మశ్రీ ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మంద కృష్ణ మాదిగ వారి ఆదేశాల మేరకు శుక్రవారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ షమీమ్ అక్తర్ వారి కమిషన్ రిపోర్ట్ లోనీ అంశాలను సవరించాలని కోరుతూ ఇల్లంతకుంట మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ఎమ్మార్వో ఆఫీసు వరకు డప్పులతో ర్యాలీ గా వెళ్లి ఎమ్మార్వో ఎండి.ఫారుక్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద రాజు మాదిగ మాట్లాడుతూ డాక్టర్ షమిమ్ అక్తర్ కమిషన్ వారు ఇచ్చిన రిపోర్టు లో ఎస్సీ వర్గీకరణ లోని అంశాలను సవరించాలని కోరుతూ మాదిగ,మాదిగ ఉప కులాలకు 11 శాతం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ,గుండేటి రాజు,గుండా థామస్,జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి,జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి పెల్లి రాకేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్ మాదిగ,ఉపాధ్యక్షులు కాసుపాక సురేష్,సావనపెల్లి నాంపెల్లి,సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేష్,సంయుక్త కార్యదర్శి ఎర్ర రాజలింగం,కడకుంట్ల రాజమల్లు,దండోరా కళామండలి నాయకుడు మల్లమారి బాబు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం మాదిగ,సీనియర్ నాయకులు మాదిగ కులస్తులు కాసుపాక శంకర్,బిగుల్ల తిరుపతి,తడ్కపెల్లి రాములు,మాంకాల బాబు,బిగుల్ల విజయ్,మంద రవి,సావనపెల్లి రాములు,మల్లమారి రాజు,మల్లమారి సమెందర్,దేవరాజు మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన : ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**–సోంపల్లిని పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించిన : ఎమ్మెల్యే...**

**(బూర్గంపాడు /మనవార్త, 07 మార్చి, 25)**

బూర్గంపాడు మండలం సోంపల్లి గ్రామానికి చెందిన బింగి రమణ( భర్త )చినబాబు మరియు బాగి సుజాత(భర్త)వెంకన్న దంపతుల ఇరువురికి ఇందిరమ్మ ఇల్లలు మంజూరైన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆ గ్రామానికి విచ్చేసి భూమి పూజ చేసి ఆ కుటుంబాలను ఆశీర్వదించడం జరిగింది. ఎమ్మెల్యే రాకతో సోంపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన సొంతింటికల నేడు నెరవేరడంతో లబ్ధిదారులు ఆనందంతో ఎమ్మెల్యేకు పూలదండలు వేసి ఘనస్వాగతం పలికారు. సోంపల్లిగ్రామం అభివృద్ధిలో వెనకంజలో ఉండటంతో ఆ గ్రామాన్ని ఎమ్మెల్యే పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించారు. ఈ ప్రకటన పట్ల సోంపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు . అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేసి ఏకకాలంలో నిర్మాణాలు జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎటువంటి అవకతవకలు జరగకుండా గృహనిర్మాణాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




**శేరిలింగంపల్లి, మార్చ్ 07 (మన వార్త ప్రతినిధి)**

డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ ఎన్ డి పి అండర్ ఎహెచ్ – సిటీ లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ రసీసీ బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. రసీసీ బాక్స్ డ్రైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతావాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, కాంట్రాక్టర్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన చంద్రుగొండ మండల అధ్యక్షుడిగా అజ్మీర రమేష్ నాయక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 7 (మన వార్త ప్రతినిధి )**

ఈరోజు చంద్రుగొండ మండల కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ . ఈరోజు చంద్రుగొండ మండల కేంద్రంలో మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని లిమండల అధ్యక్షులుగా అజ్మీర రమేష్ నాయక్ ను నియమించడం జరిగింది అనంతరం వారికి నియామక పత్రాలను ఇవ్వడం జరిగింది త్వరలోనే పూర్తిస్థాయి మండల కమిటీని ప్రకటిస్తామని అన్నారు 10% గిరిజన రిజర్వేషన్ పెంపు జీవో నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాలలో అమలు చేయాలని అలాగే ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి కొనసాగించాలని నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించి తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సమస్యలపై కొట్లాడే సంఘం సేవాలాల్ సేన అని అన్నారు గిరిజన సమస్యల పరిష్కార సాధనకై సేవాలాల్ సేన ఎల్లప్పుడు వెంట ఉంటదని అన్నారు. మండల అధ్యక్షులు అజ్మీర రమేష్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ మరియు జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు బంజారా జాతి ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోరాటం చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గుగులోతు శ్రీను నాయక్, శ్రావణ్ నాయక్, తారాచంద్ నాయక్, లాలు నాయక్, బాలాజీ నాయక్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో మండుతున్న ఎండలు.....



**-నల్గొండలో 38డిగ్రీలకు పైగా నమోదు..?**
**-మూడు రోజులుగా పెరుగుతున్న టెంపరేచర్...**
**-గతంతో పోలిస్తే ముందుగానే ముదురుతున్న ఎండలు...**
**-ఉమ్మడి నల్గొండ జిల్లాలో మార్చిలోనే మండుతున్న ఎండలు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వేసవికాలం ప్రారంభమైన మొదట్లోనే టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరువలో ఉంది. మరో రెండు నెలలు వేసవి కాలం ఉండడంతో ప్రస్తుత ఉష్ణోగ్రతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత మూడు రోజుల నుంచి ఉమ్మడి నల్లగొండ జిల్లా సూర్యాపేట , యాదాద్రి భువనగిరి జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో 38 డిగ్రీలకు పైగా , 10 ప్రాంతాల్లో 37 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు వర్షాభావ పరిస్థితుల కారణంగా బోరుబావుల్లో నీరు తగ్గిపోయి పంటలు ఎండి పోతున్నాయి. సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు.ఏప్రిల్ , మే నెలల్లో సాధారణంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ మార్చి రెండో వారంలోనే 35 డిగ్రీలకు చేరుకొని ఆ తర్వాత 40కి అటు ఇటుగా నమోదవుతుంది. ఈనెల 4న 39.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అంతకుముందు వారం రోజులుగా సాధారణ ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈనెల 1న 33 డిగ్రీలు , 2న 35 డిగ్రీలు , 3న మరో రెండు డిగ్రీలు పెరిగి 37కు చేరింది. ఈనెల 4న ఏకంగా 39.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుధవారం రోజు నాలుగు మండలాల్లో 38.03 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఎండాలను చూస్తున్న జనం రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు. ఇబ్బందులు పడుతున్న కూలీలు.వారం రోజులుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతల కారణంగా వ్యవసాయ , ఉపాధి హామీ కూలీలు , రోజువారి కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. మార్చి ఈనెల ప్రారంభమైన ఆరు రోజుల్లోనే 4,5 డిగ్రీల ఉష్ణోగ్రత ఎక్కువగా పెరగడంతో వృద్ధులు , పిల్లలు అవస్థలు పడుతున్నారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత ముదిరే అవకాశం ఉండడంతో ప్రజలు ఉపశమనం పొందడానికి కావాల్సిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ముఖ్యంగా కూలర్లు , ఏసీలకు గిరాకీ పెరిగింది. పాత వాటికి రిపేర్లు చేయిస్తున్నారు.

# యాదగిరిగుట్ట ఆలయం టీటీడీ తరహాలో ట్రస్ట్ బోర్డుకు గ్రీన్ సిగ్నల్



**ట్రస్టు బోర్డు ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. యాదగిరి గుట్టకు "టీటీడీ" తరహాలో స్వయం ప్రతిపత్తి రానుంది. ఆలయం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉడనుంది.యాదగిరిగుట్ట ఆలయానికి ట్రస్ట్ బోర్డు , పదవీకాలం , నిధులు , ఉద్యోగ నియామకాలు ,బదిలీలకు సంబంధించిన సర్వీస్ రూల్స్ , ఈవోగా ఏ స్థాయి అధికారి ఉండాలనే వివరాలను మంత్రివర్గంకు నోట్ రూపంలో అందించారు. దేవాదాయ శాఖ చట్టం-1987లోని చాప్టర్ 14 కింద ఈ దేవస్థానాన్ని చేర్చారు. ఈ మేరకు అసెంబ్లీలో చట్టసవరణ చేయనున్నారని పక్క సమాచారం.యాదగిరిగుట్ట దేవస్థానానికి ఈవోగా ఐఏఎస్ అధికారిని , లేదంటే అదనపు కమిషనర్ , ఆపై స్థాయి అధికారిని నియమించాలని మంత్రివర్గానికి సమర్పించిన నోట్‌లో పేర్కొన్నారు. బోర్డుకు చైర్మన్‌తో పాటు 10 మంది సభ్యులను నియమిస్తారు. ఇందులో ఒకరు ఫౌండర్ ట్రస్టీ కాగా , తొమ్మిది మందిని ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. ఎక్స్ అఫీషియో సభ్యులు కూడా ఉండనున్నారు.

# బీబీనగర్ ఎయిమ్స్ లో ఎంపీ చామల ఆకస్మిక తనిఖీ





**వైద్య సేవలపై పేషెంట్లతో ఎంపీ సంభాషణ.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లాహౌ బీబీనగర్‌హౌమండల కేంద్రంగా ఉన్న ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ , బీబీనగర్‌హౌ ఎయిమ్స్ ను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం రోజు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ప్రతి రోజు ఇన్ పేషెంట్ అవుట్ పేషెంట్లు ఎంతమంది వస్తున్నారు..? వాళ్లకు ఎటువంటి ట్రీట్మెంట్ అందుతుందని అవసరమైన పేషెంట్ లకు ఆపరేషన్లు చేస్తున్నారా..? లేదా..? అని ఆరా తీసారు. క్యూ లైన్ లో నిల్చున్న ప్రతి పేషెంట్ ను పలకరిస్తూ , డాక్టర్ లు సమయానికి వస్తున్నారా..? , అన్ని ఎక్యుప్మెంట్స్ ఉన్నాయా..? సౌకర్యాలు ఎలా ఉన్నాయి..? అని అడిగి తెలుసు కున్నారు. ఎయిమ్స్ లో సిబ్బంది నియామకం జరుగుతుందా , జరిగితే ఎ ప్రాతిపాదికన జరుగుతుంది , దీనిని ఎ ఏజెన్సీ నిర్వహిస్తున్నది , దినిలో లోకల్ వాళ్ళకి ఎంత వరకు ప్రాధాన్యత ఇస్తున్నారు..? సిబ్బంది నియామకంలో అవకతవకలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని అలాంటివి జరగకుండా పారదర్శకంగా ఉండాలన్నారు. మిగతా సివిల్ వర్క్ ఎంత వరకు పూర్తి అయ్యింది , పూర్తి కాకా పోతే ఎప్పటి వరకు పూర్తి అవుతుందని , పేషెంట్ లకు అని సౌకర్యాలతో బిల్డింగ్ లు అందుబాటులోకి ఎప్పుడు వస్తాయని అడిగారు.బిల్డింగ్ నిర్మాణాలు త్వరగా పూర్తి చేస్తామని గతంలో చెప్పిన వాయిదాలు దాటిపోయాయని గుర్తు చేస్తూ తర్వగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా , మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అభిషేక్ అరోరా , డిప్యూ డైరెక్టర్ డాక్టర్ విపిన్ వర్గీస్ పాల్గొన్నారు.

# గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**-మార్చ్ 07. మన వార్త ప్రతినిధి...**

**కడ్తాల్ పట్టణ బీసీ కాలనీలో లోవోల్టేజ్ విద్యుత్ సమస్యలకు ప్రత్యేక చర్యలు**

**డీసిసి అధికార ప్రతినిధి - గూడూరు శ్రీనివాసరెడ్డి**

కడ్తాల్ పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలో లో వోల్టేజ్ విద్యుత్ కారణంగా సమస్యలు ఎదుర్కొంటున్న పలుకాలనీలలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి గారు పర్యటించి యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు విద్యుత్ అధికారులతో కలిసి నూతన స్తంభం మరియు కనెక్షన్ ఏర్పాటుతో లో వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీసీ కాలనీలో లో వోల్టేజ్ సమస్యలు కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని, వెంటనే అధికారులతో కలిసి లోవోల్టేజ్ సమస్య పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. పట్టణంలోని అన్ని కాలనీలలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మండలంలో గృహ వినియోగదారులందరికీ నాణ్యమైన విద్యుత్ అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గట్టి ఆదేశాలతో అధికారులకు తెలిపారు. మండలంలో ఎక్కడ కూడా లో వోల్టేజ్ సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ఆ దిశగా తాను శక్తివంచన లేకుండా శాయశక్తుల కృషి చేస్తున్నానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గారి సహకారంతో మండల కేంద్రం అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోబీసీ సెల్ మండల అధ్యక్షులు పిప్పళ్ళ యాదయ్య, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, మండల యూత్ అధ్యక్షులు బోస్ రవి, టౌన్ అధ్యక్షులు భాను కిరణ్, నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్ మహేందర్, తిరుమలేష్, లక్ష్మణ చారి, బుద్దరాం, చెన్నమోని కృష్ణ, మూడ యాదగిరి, రఘు, వెంకటేష్, మల్లేష్, నరసింహ, మహేష్, శేఖర్, వెంకటయ్య, జంగయ్య, సత్తయ్య, కృష్ణయ్య, విద్యుత్ అధికారులు కృష్ణ వెంకటయ్య, మరియు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఎంపీడీవోగు వినతి పత్రం



**గంభీరావుపేట మార్చి 7 మనవార్త ప్రతినిధి**

మండల కేంద్రంలో పారిశుద్ధ కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఇందులో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బంది బకాయిలు చెల్లించాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి గ్రీన్ కార్డ్ ద్వారా వేతనాలు చెల్లించాలి. రెండవ పిఆర్ఎస్ పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలి. జీవో నెంబర్ 60 ప్రకారం కేటగిరి వారిగా చెల్లించాలి. మల్టీ పర్పస్ విధానాన్ని పాటించాలి. గ్రామం పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి రిటైర్మెంట్ వాళ్లకు ఐదు లక్షల రూపాయలు బెనిఫిట్ ఇవ్వాలి. ఎన్నికల్లో చెప్పిన హామీలు నెరవేర్చాలి. పంచాయతీ సిబ్బందిని పర్మిట్ చేయాలి. వేతనాలు పెంచాలి. ఆన్లైన్లో నమోదు కానీ కార్మికుల పేర్లు నమోదు చేయాలి వేతనాలు చెల్లించాలి. కార్మికులకు ఇల్లు కేటాయించాలి. అనారోగ్యంగా మరణిస్తే వారి కుటుంబం నుండి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి అని ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.

# ఎండుతున్న పొలాలు పట్టించుకోని అధికారులు




**సిద్దిపేట కామారెడ్డి రహదారిపై ధర్నా...**

**గంభీరావుపేట మార్చి 7 మనవార్త ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలోని ఎగువ మానేరును ఆనుకొని ఉన్నటువంటి సింగసముద్రం నాలా పెద్ద కాల్వ ఆయకట్టు రైతులు అందరం కలిసి పెద్ద కాల్వలకు నీళ్లు విడుదల చేయాలని రైతులను ఆదుకోవాలని మూగజీవాలను ఆదుకోవాలని గంభీరావుపేట లింగన్నపేట ప్రధాన రహదారి ఓలాద్రి వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగినది. సింగసముద్రం నాలా పెద్ద కాలువ ఆయకట్టు దాదాపు 2000 గాను 100 ఎకరాలకు కూడా నీళ్లు అందడం లేదు, పెద్ద కాలువను ధీమా చేసుకొని పేద రైతులను వరి పంటలు వేసుకుని గడిచిన 50 సంవత్సరాల నుండి లేని కరువు ఇప్పుడే వచ్చినట్టు నీళ్లు విడవకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి అధికారుల నిర్లక్ష్యమా, ప్రభుత్వం నిర్లక్ష్యమా, తెలువదు కానీ మా రైతుల నోట్లో మట్టి కొట్టకండి నీళ్లు విడిచే వరకు ప్రత్యేక తూము ఏర్పాటు చేసే వరకు కాలువను పూర్తి స్థాయిలో శుభ్రం చేసే వరకు పంటలు పండించుకునేందుకు ధర్నాలు రాస్తారోకాలు చేస్తూనే ఉంటాం దీనికి ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి నీళ్లు విడుదల చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా రైతులకు భారతీయ జనతా పార్టీ మద్దతు తెలియజేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే స్పందించి కలెక్టర్ తో మాట్లాడి నీళ్లు ఈ పంటకు వచ్చే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేస్తా ఉన్నాం ఈ ధర్నా కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు గంటా అశోక్ నాయకులు ప్రసాద్ రెడ్డి దేవసాని కృష్ణ పత్తి స్వామి రాజు రైతులు చిట్టంపల్లి రాజు టేకుమల్ల గంధపు రాజు వేశాల రామచంద్రం వేశాల రమేషు చిట్టెంపల్లి అంజయ్య అడువయ్య చిట్టెంపెల్లి స్వామి బాలయ్య దేవయ్య తదితరులు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.దీనితోపాటు వెంకటాద్రి చెరువు కింద ఉన్న పరిస్థితి ఇలాగే ఉంది... వెంకటాద్రి చెరువుకు దాదాపు 300 ఎకరాలు పంట పొలాలు వేయగా, చెరువు లో నీరు నిండా ఉన్న, నీరు అందుతా లేదంటూ కిరణ్ అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు, నీరు చెరువులో నిండి ఉన్న ఎందుకు వదలడం లేదు అర్థం కావడం లేదు అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, పేరుకే రైతు రాజు అంటారు గాని, రైతుకు ఎలాంటి లాభం లేదు అని దుయ్యబడ్డాడు. దాదాపు 100 ఎకరాలు పొలం ఎండిపోతున్న ఎవరు పట్టించుకోవడం లేదంటూ, అధికారులు గానీ ఎవరు పట్టించుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు, వేసుకున్న పంటలకు మీరు అందించాలని కోరారు.

# మృగశిర నక్షత్రం సందర్భంగా పద్మావతి అమ్మవారి నవకలశ పంచామృత అభిషేకం....



**అంగరంగ వైభవంగా శ్రీనివాసుడి నిత్య కళ్యాణోత్సవం..**

**శుక్రవారం సందర్భంగా సకలైశ్వర్య ప్రధాయిని పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన సేవ.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 07 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో కొలువుదీరి ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి నిత్య కైంకర్యములలో భాగంగా శుక్రవారం రోజు స్వర్ణగిరి దేవస్థానంలో మృగశిర నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారికి ఉదయం పాలు , పెరుగు , తేనె , చక్కర , పండ్ల రసాలు , పసుపు , కుంకుమ చందనాదులతో నవ కలశ పూర్వక పంచామృతాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి , సువర్ణ భరిత వజ్రాభరణాలతో , సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి నిత్య కళ్యాణం పచ్చతోరణం స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. నేడు స్వర్ణగిరి క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు శ్రీ స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారికి కర్పూర మంగళహారతులను సమర్పించారు. అనంతరం భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## అవాయి ఆల్కలిన్ ప్యూరి ఫైర్ వాటర్ పై అవగాహన సదస్సు

**–ఆరోగ్యమే మహాభాగ్యం రాగుల నాగరాజు...**



**గజ్వేల్ మార్చు 07(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ఆరోగ్యమే మహాభాగ్యం అని అవాయ్ ఆల్కలిన్ ప్యూరి ఫైర్ వాటర్ తాగండి ఆరోగ్యంగా జీవించండి అని రాగుల నాగరాజు అన్నారు శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అవాయ్ ఆల్కలిన్ ప్యూరి ఫైర్ వాటర్ ఫిల్టర్ పై అవగాహన సదస్సు కంపెనీ ఎండి రాగుల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా అవాయ్ ఆల్కలిన్ ప్యూరి ఫైర్ వాటర్ వినియోగిస్తున్న వారికి అభినందనలు తెలుపుతూ మన ఆరోగ్యం మన చేతుల్లో అని మంచినీటిని సేవిస్తే మన ఆరోగ్యం పదిలంగా ఉంటుందని అవాయి ఆల్కలీన్ ప్యూరి ఫైర్ వాటర్ తో మనకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఒక గొప్ప మార్కెటింగ్ అవకాశం తో అవాయ్ ఆల్కలిన్ ప్యూరి ఫైర్ వాటర్ ఫిల్టర్ మన ముందుకు వచ్చిందని, తక్కువ ధరతో ఎక్కువ మన్నికతో, ప్రజల ఆదరణ పొందుతూ ఉన్నదని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆర్థికంగా ముందుకు సాగాలని కోరారు, అనంతరం అవాయి ప్యూరి ఫైర్ వాటర్ ఫిల్టర్ అత్యధికంగా సేల్ చేసిన వారికి చిరు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో అవాయి ఆల్కలిన్ ప్యూరి ఫైర్ వాటర్ ఫిల్టర్ యాజమాన్యం, సిబ్బంది, పెద్ద ఎత్తున వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ



**గజ్వేల్ మార్చు 07(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పార పంపిణీ శుక్రవారం 248 రోజుకు చేరుకుంది, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్ నీరజ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అల్పాహారంతో పాటు అరటి పండ్లు , బ్రెడ్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి , తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారామ్, మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి రోజు ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం పంపిణీ చేయడం అభినందనీయమని, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ పెళ్లిరోజు సందర్భంగా వారికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో లయన్ పరమేశ్వర చారి, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ గుడాల రాధాకృష్ణ, లయన్ సంజయ్ గుప్తా, దొంతుల సత్యనారాయణ, డాక్టర్ నరసింహులు డాక్టర్ కుమారస్వామి, లయన్ మల్లేశం గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో వంద పడకల హాస్పిటల్ దశాబ్దాల కళ నేరవేరుతున్నవేళ



**మార్చి 7 మన వార్తా ప్రతినిధి** తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి.కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలోపేదప్రజలందరికి 100 పడకల ఏరియా ఆసుపత్రి.మాతా శిశు సంరక్షణ కేంద్రం అందుబాటులోకి రానున్నదిమన ప్రియతమ , కల్వకుర్తి ముద్దుబిడ్డ , శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్. ఆర్డిఓ. భవన నిర్మాణానికి అవసరమైన స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ క్రమంలో అతితొందరలో గౌరవ కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి చే భూమి పూజ కార్యక్రమం ఉంటుందని తెలుపుటకు సంతోషిస్తున్నాను. పేదల ఆరోగ్యం కొరకు కల్వకుర్తి పట్టణంలో నిర్మాణం చేసే ఈ ఆసుపత్రితో నియోజకవర్గంలోని అన్ని మండలాల పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో మేలు చేకూరుతుంది. యేండ్ల కాలంగా ఏ నాయకుడు పట్టించుకోని కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి, ప్రధాన సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తున్న మన ప్రియతమ నేత, కల్వకుర్తి ముద్దుబిడ్డ గౌరవ కసిరెడ్డి నారాయణరెడ్డి కి, మాతా శిశు సంరక్షణా కేంద్రం మంజూరుకు సహకరించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి గౌరవ శ్రీ దామోదర రాజనర్సింహ్మా కి ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేసిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి.

## ఎంపీడీఓ లతో సమావేశం నిర్వహించిన డిపిఓ



**జహీరాబాద్ మార్చి 7 (మన వార్తా):** గ్రామీణ ప్రాంతాలలో గల ప్రజలకు కావలసిన సౌకర్యాలు కల్పించేందుకు నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సంగారెడ్డి జిల్లా పంచాయతి అధికారి సాయిబాబా అధికారులకు సూచించారు. శుక్రవారం జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఝురాసంగం, కోహీర్ న్యాల్కల్, జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో జహీరాబాద్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వేసవిని దృష్టిలో పెట్టుకొని మంచినీటి సౌకర్యం కల్పించాలని ఏదైనా ఇబ్బందులు ఉంటే ముందుగానే తెలియజేయాలని, అలాగే బకాయిలు ఉన్న ఇంటి పన్ను ను నిర్ణీత సమయంలో వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మంచి నీటి సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలను పెంచేందుకు ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. ప్రతిరోజు కూలీల సంఖ్య పెంచుతూ 60 కి తగ్గకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ఇంటి పన్నును వంద శాతం వసూలు చేయాలని గ్రామ కార్యదర్శులకు సూచించారు. గ్రామాలలో ఇంటి స్థలాల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, అందుకు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డీపీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాని దెబ్బతీస్తున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.రుణమాఫీ నూరు శాతం

# అమలు చేయాలిరైతు ఉద్యమాలకు సంసిద్ధం కావాలి

**–తెలంగాణ రైతు సంఘం(ఏఐకేఎస్) జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్ర కుమార్...**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 7 (మనవార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపాల్వంచ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వలన వ్యవసాయ రంగం దెబ్బతిని సంక్షోభంలో ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం ఆరోపించారు. శుక్రవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జరిగిన పాల్వంచ మండల రైతు సంఘం ప్రథమ మహాసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత రైతు సంఘం జెండాను జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్ర కుమార్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొ రేట్ శక్తులు అనుకూలంగా మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి దొడ్డి దారిన అమలు చేయడా నికి ప్రయత్నం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. వ్యవసాయ రంగం దెబ్బతింటే అన్ని రంగాలు మీద నష్టాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వాలు గమనించి స్వామినాధన్ సిఫార్సులు తక్షణమే అమలు చేసి రైతాంగ వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కోరారు. వ్యవసాయ రంగం బలంగా ఉంటేనే అన్ని రంగాలు బాగా ఉంటాయని తెలిపారు. పంటలు మద్దతు గ్యారెంటీ చట్టం అమలు చేస్తే తప్ప వ్యవసాయంలో రైతు నిలబడగలుగుతాడని పేర్కొన్నారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా శక్తివంతమైన ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రుణమాఫీ రైతు భరోసా ఇస్తామని రైతులకు ఇచ్చిన హామీని సంపూర్ణంగా అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు ప్రాజెక్ట్ ప్రాధాన్యత కల్పించి పంటలకు సాగునీరు అందించే విధంగా పాలకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మహాసభలో బి.కె ఎం యు జిల్లా అధ్యక్షుడు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఇట్టి వెంకట్రావు నిమ్మల రాంబాబు, నరటి రమేష్, వేములపల్లి శ్రీను, డిహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య, ప్రజాసంఘాల నాయకులు వేములపల్లి రాజశేఖర్, భూక్యా విజయ, జకరయ్య, వైఎస్ గిరి, రైతు సంఘం నాయకులు కంగర అప్పారావు, బాణోత్ రంజిత్, జరుపుల మోహన్, బాదే చెన్నయ్య, వి ఎడవల్లి క్రిష్ణ, భీమా నాయక్, ఆడెపు పెద్ద వెంకట్రామయ్య, ఆంగోత్ బాలాజీ, ఈసం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.అనంతరము పాల్వంచ మండలం రైతు సంఘం అధ్యక్షులుగా కంగర అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా బాణోత్ రంజిత్ పాటు 10 మంది కార్యవర్గ సభ్యులను మహాసభలో ఎన్నుకన్నారు.

## భద్రాద్రి జిల్లాకు విచ్చేసిన మాజీ మంత్రి, సీడబ్ల్యూసీ సభ్యులు రఘు వీరారెడ్డి

**–రఘు వీరారెడ్డికి ఆతిథ్యం ఇచ్చిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కుటుంబం..**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 7 ( మన వార్తా ప్రతినిధి)** కొత్తగూడెం భద్రాద్రి జిల్లా పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి, సీడబ్ల్యూసీ సభ్యులు రఘు వీరారెడ్డి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఇంట్లో ఆతిథ్యం స్వీకరించారు. ముందుగా భద్రాచలం రామయ్య ను దర్శించుకుని పూజలు చేసిన రఘు వీరారెడ్డి సుజాతనగర్ లోని నాగా సీతారాములు ఇంట్లో అతిధ్యం స్వీకరించి భోజనం చేశారు. ఇంటికి వచ్చిన రఘు వీరారెడ్డి కి నాగా సీతారాములు కుటుంబ సమేతంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీతారాములు కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న రఘు వీరారెడ్డి పార్టీ అభ్యున్నతి కోసం, కార్యకర్తల కోసం కష్టపడే వారికి పార్టీలో సుస్థిర స్థానం ఉంటుందన్నారు. ఆయన వచ్చిన విషయం తెలుసుకుని సీతారాములు ఇంటికి చేరుకున్న కార్యకర్తలతో కాసేపు ముచ్చటించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాల్సిందిగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి విజ్ఞప్తి చేసిన కోనేరు సత్యనారాయణ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 7 ( మనవార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాల్సిందిగా గాంధీభవన్లో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ ( చిన్ని) సందర్భంగా మాట్లాడుతూ తను చేసిన సేవా కార్యక్రమాలు కొన్ని ఏళ్లుగా పార్టీ గెలుపు కోసం ఎంతగానో కృషి చేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూనే ఉంటానని పార్టీ కోసం ప్రతిరోజు కష్టపడే వ్యక్తిగా తనను గుర్తించాలని కోరారు

## మల్లాపూర్ డివిజన్ ను దశల వారిగా అభివృద్ధి పరుస్తా:ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి,మార్చి7, మనవార్త.** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీలో15 లక్షల నిధులతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజియం సతీష్,మేనేజర్ సిరాజుద్దీన్,స్థానిక కాలనీ వాసులు పద్మరెడ్డి,యాదగిరి, ప్రభాకర్ రెడ్డి,ముత్యాలు, అంజయ్య,సోమిరెడ్డి,దశరథ్, రవీందర్, చిన్న,కృష్ణారెడ్డి, వెంకట చారి,జనార్దన్, కుందన్ తదితరులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తండా వాసుగౌడ్,ఫైళ్ల ప్రవీణ్, మన్నెం,సత్తిరెడ్డి,సంతోష్ యాదవ్,పరమేష్ రెడ్డి, రాపోలు శ్రీనివాస్,ఉస్మాన్, రఘు,సీతాల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వావిలాలలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జనరిక్ ఔషధాల మీద ప్రజలకు అవగాహన కార్యక్రమం




**జమ్మికుంట, మర్చి7(మనవార్త)** వావిలాల ప్రతి సంవత్సరం ఈ పథకం గురించి అవగాహన పెంచడానికి మరియు జనరిక్ ఔషధాల వాడకాన్ని ప్రోత్సహించడానికి మార్చి 7వ తేదీని 'జన్ ఔషధి దివస్'గా జరుపుకుంటారు,మార్చి 1 నుండి 7వ తేదీ వరకు దేశవ్యాప్తంగా వారం రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తారు.ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాలు అనే ప్రత్యేక అవుట్‌లెట్‌ల ద్వారా ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన మందులను అందించడం ముఖ్య లక్ష్యం. ఈ కార్యక్రమంలో భాగంగా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య సిబ్బంది జనరిక్ ఔషధాల మీద ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది దీంట్లో భాగంగా వైద్య సిబ్బంది ప్రజలకు ఈ విషయాలపై అవగాహన చేశారు. అందరికీ సరసమైన ధరలకు నాణ్యమైన జనరిక్ ఔషధాలను అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో, ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి పరియోజన నాణ్యమైన జనరిక్ ఔషధాలను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచారు వాటిని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. అవగాహన పెంచడం : జనరిక్ ఔషధాల ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, అందుబాటు ధర నాణ్యతలో రాజీ పడదని నొక్కి చెప్పడం అధిక ధరలు మెరుగైన నాణ్యతను సూచిస్తాయనే అపోహను తొలగించడం జనరిక్ ఔషధాల ప్రిస్క్రిప్షన్లను ప్రోత్సహించడం అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాజేష్,ఆరోగ్య ఉప కేంద్రాల వైద్యులు డాక్టర్ మహొన్నత పటేల్,డాక్టర్ సంధ్యారాణి,డాక్టర్ హిమబిందు, డాక్టర్ ఫరహానుద్దీన్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ సంధ్య,డాక్టర్ విజయ్ కుమార్,మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ సూపర్వైజర్స్ అరుణ, రత్నకుమారి,సదానందం,దేవేందర్ రెడ్డి మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## గౌవ్ బచావ్ దేశ్ బచావో గోరక్షణ రాష్ట్ర అధ్యక్షులు ఈసంపల్లి వెంకన్న



**వేములవాడ మార్చి 07 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ కార్యనిర్వాహణాధికారి మర్యాదపూర్వక కలిసి వేసవి దృష్ట రాజన్న గోశాలలో కోడెలు ,ఆవులు చలువ పందిరిలు, పచ్చి గడ్డి నిరంతర త్రాగునీరు పూర్తిస్థాయి పశు వైద్యుడు ఉండాలని ఈవో కి వివరించారు. సానుకూలంగా స్పందించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని దేవాలయం కేంద్రంగా గోశాలను ఏర్పాటు చేయాలని , ప్రతి ఇంటిలో దేశి గోవులను పెంచాలని మరియు గోవధ తొలగించాలని అప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలోప్రాంత గోరక్ష క్ టోలి సభ్యులు,వూట్కూరి రాధాకృష్ణా రెడ్డి ,విశ్వహిందూ పరిషత్ జిల్లా సహకారదర్శి,గడప కిషోర్ రావు గౌరిశెట్టి శ్రీనివాస్ పట్టణ కార్యదర్శి శ్రీపతి రాజ్ ఇతర సభ్యులు పాల్గొన్నారు

## విద్యుత్ ఘాతంతో అన్నదమ్ముల మృతి



**జహీరాబాద్, మార్చి 7 (మన వార్తా):** జహీరాబాద్ మండల పరిధి గోవింద్ పూర్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. తండ్రి మరణం తర్వాత వ్యవసాయ పనులు ప్రారంభించిన ఇద్దరు అన్నదమ్ములు అడవి జంతువుల నుంచి పంటపొలాన్ని రక్షించుకునే క్రమంలో పొలం చుట్టూ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌కు విద్యుత్ ప్రసరించడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. జగన్ (48) అతని తమ్ముడు మల్లేశం (42) జీవనాధారంగా వ్యవసాయం చేసన్తా కుటుంబాన్ని పోషించేవారు. అడవి పందుల ఉల్లాసం వల్ల పంట నష్ట పోతుందనే ఆందోళనలో పొలం చుట్టూ రక్షణగా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఈ ఫెన్సింగ్‌కు విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించుకున్న సమయంలో ప్రమాదం జరిగింది. ఫెన్సింగ్‌కు కనెక్షన్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్న సమయంలో 11 కేవీ విద్యుత్ తీగలకు తగలడంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఊహించని ఈ ఘటన గ్రామస్థులను శోకసంద్రంలో ముంచేసింది. సమాచారం అందుకున్న చిరాగ్‌పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఎస్ ఎం బాక్స్ క్రికెట్ ను సందర్శించిన మెదక్ ఎంపీ



**గజ్వేల్ మార్చు 07(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఇటీవలే నూతనంగా ప్రారంభమైన ఎస్ ఎం బాక్స్ క్రికెట్ ను మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు శుక్రవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి దేశానికి రాష్ట్రానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఇలాంటి బాక్స్ క్రికెట్ ద్వారా యువత క్రికెట్లో మెలకువలు నేర్చుకోవడానికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇలాంటి బాక్స్ క్రికెట్ ను గజ్వేల్ పట్టణంలో యువతకు అందుబాటులోకి తెచ్చిన యజమానుల ప్రయత్నం అభినందనీయమని అన్నారు.

## రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలలో ప్రతిభ కనపరిచిన అగ్రహారం అర్థశాస్త్ర విభాగ విద్యార్థులు....



**వేములవాడ మార్చి 07 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
కళాశాల విద్యాశాఖ నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టుల సమర్పణ ఎంపిక పోటీలలో అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం విద్యార్థులు తమ ప్రాజెక్టును సమర్ధవంతంగా సమర్పించి పలువురి మన్ననలను పొందారని ప్రాజెక్టు పర్యవేక్షకులు, అర్థశాస్త్ర విభాగ అధిపతి శ్రీమతి మార్కొండ శకుంతల మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శంకర్ తెలిపారు. కళాశాలకు చెందిన అర్థశాస్త్ర విభాగాధిపతి శ్రీమతి మార్కొండ శకుంతల పర్యవేక్షణలో విద్యార్థులు . జాషువ, . విష్ణు, గంగ సాయి, అక్షయ్ మరియు . వినయ్ ఇంపాక్ట్ ఆఫ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ ఆన్ బయింగ్ బిహేవియర్ ఆఫ్ కన్స్యూమర్: ఎ స్టడీ ఇన్ రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అనే అంశంపై రూపొందించిన స్టడీ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఇందులో భాగంగా విద్యార్థులు సిరిసిల్ల జిల్లాలో సర్వే నిర్వహించి, చక్కని ప్రాజెక్టు రిపోర్టును తయారు చేశారు. ఈ ప్రాజెక్టును ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల , నాంపల్లి, హైదరాబాద్ లో విద్యార్థులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి, న్యాయ నిర్ణేతల మన్ననలను పొందారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అగ్రహారం అర్థశాస్త్ర విభాగం విద్యార్థులు ఈ పరిశోధన ద్వారా, ఈ విధంగా ప్రత్యక్షంగా సర్వే చేయడం తమకు మంచి అనుభవాన్నిచిందని, సర్వే ద్వారా వినియోగ దారుల పై ప్రభావం ఏ విధంగా ఉందో తమ ప్రాజెక్టు లో ప్రత్యక్షంగా వివరించారు. రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలలో ప్రాజెక్టు పర్యవేక్షకురాలిగా పాల్గొన్న అర్థశాస్త్ర విభాగాధిపతి శ్రీమతి మార్కొండ శకుంతల మరియు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి శంకర్, వైస్ ప్రిన్సిపల్, డాక్టర్. టి. లావణ్య జిజ్ఞాస సమన్వయకర్త డాక్టర్. ఎస్. కృష్ణ ప్రసాద్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్. ఏ. ప్రసాద్ , కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. శోభారాణి , స్టాఫ్ సెక్రటరీ. శ్రీధర్ రావ్, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థులను అభినందించారు.

## భారతీయ జన ఔషధి కేంద్రాన్ని సందర్శించిన మెదక్ ఎంపీ




**-నరేంద్ర మోదీ పేద ప్రజలకు వైద్యం, విద్య అందాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు..**
**-మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు..**

**గజ్వేల్ మార్చు 07(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన జన ఔషధి దివస్ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన త్రిశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన జనరిక్ మెడికల్ షాప్‌ను సందర్శించి, జనరిక్ మందులపై అవగాహన కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు తక్కువ ధరకు అత్యుత్తమమైన ఔషధాలు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రధాన్ మంత్రి భారతీయ జనౌషధి పరియోజన యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ప్రతి ఒక్కరికి విద్యా వైద్యం అందాలనే లక్ష్యంతో మన తెలంగాణ రాష్ట్రానికి ఎనిమిది నవోదయ పాఠశాలల ఏర్పాటు ఒక్కొక్క పాఠశాలకు ఐదు వందల కోట్ల రూపాయల్ని రానున్న ఐదు విద్యా సంవత్సరాలకు కేటాయించడం జరిగింది అదేవిధంగా మెడికల్ మాఫియా పేద ప్రజలను దోచుకుంటుందని ఆలోచనతో మందుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పేద ప్రజల సంపాద మందులకే ఖర్చువుతుందని గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో కేంద్ర ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జనరిక్ మెడికల్ దుకాణాలని ఎక్కడికక్కడ పేద ప్రజలకు అందుబాటులో ఉంచారు ప్రైవేటుగా దొరికే మందులకు ఈ ప్రధానమంత్రి జనరిక్ మెడికల్ షాప్ లో దొరికే మందులకు 90 శాతం సబ్సిడీతో పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది అన్నారు అంత్యోదయ సిద్ధాంతం లక్ష్యంగా పేద ప్రజలకు విద్యా వైద్యం అందే విధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కావున గజ్వేల్ పట్టణంలో ఉన్న ప్రధానమంత్రి జనరిక్ మెడికల్ దుకాణంలో మీకు కావాల్సిన మందులన్నీ అందుబాటులో ఉంటాయి. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరుకుంటున్నాను అన్నారు అసత్యప్రజా ప్రచారాలను నమ్మకుండా ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పేద ప్రజలను కోరుకుంటున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భైరి శంకర్ ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి, నలగామ శ్రీనివాస్, జస్వంత్ రెడ్డి, వెంకట్ రమణ, టేకులపల్లి రామ్ రెడ్డి, కుడిక్యాల రాములు, నత్తి శివకుమార్, శశిధర్ రెడ్డి, ఎల్కంట్టి సురేష్, గజ్వేల్ పట్టణ మండల అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్, పంజల అశోక్ గౌడ్, కుకునూరు పల్లి మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి, బిజెపి నాయకులు ఉప్పల మధుసూదన్, చేప్యాల వెంకటరెడ్డి, నాయిని సందీప్ కుమార్, మాడ్గురి నరసింహా ముదిరాజ్, మైస విజయ్ ప్రధానమంత్రి జనరిక్ మెడికల్ యజమానులు రమణాచారి, కేతోజీ వినోద్ ఫార్మసీ నిపుణులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

